క్లుప్తంగా

ముఖ్యమంత్రిని కలిసిన ఎమ్మెల్యే సామేల్



హైదరాబాద్‌లో సీఎం రేవంత్‌రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఎమ్మెల్యే సామేల్

తిరుమలగిరి : అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ బిల్లును ఆమోదించిన సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డిని ఎమ్మెల్యే మందుల సామేల్ మంగళవారం కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. వర్గీకరణ బిల్లును ఆమోదించినందుకు ముఖ్యమంత్రికి, మంత్రివర్గ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

నేరాలకు పాల్పడితే శిక్షలు తప్పవు



మిర్యాలలో పోలీసులకు సూచనలిస్తున్న ఎస్పీ

నూతనకల్ : సమాజంలో చట్టవిరుద్ధమైన నేరాలకు పాల్పడే వ్యక్తులకు జైలు శిక్షలు తప్పవని ఎస్పీ కె. నర్సింహ అన్నారు. మిర్యాల గ్రామంలో సోమవారం జరిగిన హత్యకు సంబంధించి సంఘటన స్థలాన్ని సోమవారం రాత్రి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. నేరనియంత్రణ కోసం చట్టాలు బలోపేతం చేయబడ్డాయని, నేరాలు జరిగితే గ్రామాల్లో అభివృద్ధి తగ్గి యువత భవిష్యత్తుపై ప్రభావం చూపుతుందని తెలిపారు. క్షణికావేశంలో నేరాలు చేసి జైలుకు వెళ్లి కుటుంబాలకు దూరం కావద్దని కోరారు. గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీ పోలీసు బందోబస్తు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

కలెక్టర్‌ను కలిసిన పేట మార్కెట్ కమిటీ చైర్మన్



కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం ఇస్తున్న సూర్యాపేట మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి

భానుపురి : సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్‌గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన కొప్పుల వేణారెడ్డి మంగళవారం కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్‌ను ఏఐసీసీ మెంబర్ రాంరెడ్డి సర్వోత్తమ్‌రెడ్డితో కలిసి కలెక్టరేట్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. సూర్యాపేట వ్యవసాయ మార్కెట్‌కు వచ్చే రైతుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని కలెక్టర్‌ను కోరారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు పోతు భాస్కర్ తదితరులు ఉన్నారు.

మైక్‌సెట్ బహూకరణ



బిగ్‌హెల్ప్ సంస్థ బహూకరించిన మైక్‌సెట్, సౌండ్ బాక్సులతో ఉపాధ్యాయులు

అర్వపల్లి : అర్వపల్లిలోని జెడ్పీహెచ్‌ఎస్‌కు అమెరికాలోని బిగ్‌హెల్ప్ సంస్థ అధినేత షేక్ చాంద్‌పాష రూ.60వేల విలువ చేసే మైక్‌సెట్, సౌండ్‌బాక్స్‌లను బహూకరించారు. వాటిని మంగళవారం ఆ సంస్థ తెలంగాణ, ఏపీ రాష్ట్రాల కార్యదర్శి, పాఠశాల పీడీ పి.మల్లేష్ హెచ్‌ఎం ఎం.విజయలక్ష్మికి అందజేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్ కె.వీరన్న, అదనపు డైరెక్టర్ ఎస్.నాగయ్య, ఉపాధ్యాయులు శ్రీదేవి, మధుకర్, విమల, శ్రీరాములు, రమేష్, ప్రసన్న, స్వర్ణలత, అంజలి, సునంద, పుష్ప, ప్రశాంతి, విద్యార్థులు పాల్గొన్నారు.

పాఠశాలల వార్షికోత్సవం

తిరుమలగిరి : తిరుమలగిరి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ ఎల్సోజు చామంతినరేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ఐ.శాంతయ్య, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రాజమోహన్‌రావు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దామెర శ్రీనివాస్, సినీ గేయ రచయిత అభినయ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

అర్వపల్లి : అర్వపల్లి జెడ్పీహెచ్‌ఎస్ ప్రథమ వార్షికోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థిని, విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు గ్రామస్తులను అలరించాయి. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం ఎం.విజయలక్ష్మి, పీడీ పి. మల్లేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



సరస్వతి వేషధారణలో విద్యార్థిని

ఆదా చేస్తేనే.. గృహానికి 'జ్యోతి'

- ఎండలకు పెరుగుతున్న విద్యుత్ వినియోగం
- పొదుపుగా వినియోగిస్తేనే లబ్ధిదారులకు గృహజ్యోతి
- 200 యూనిట్లు దాటితే జీరో బిల్లు రానట్లే..

పెన్‌పహాడ్ : మార్చి నెల ప్రారంభం నుంచే ఎండలు దంచికొడుతున్నాయి. పగటి పూట ఉష్ణోగ్రతలు దాదాపు 36 డిగ్రీలుగా నమోదవుతున్నాయి. ప్రజలు ఉక్కపోతతో ఇబ్బంది పడుతున్నారు. ఫ్యాన్లు, కూలర్లు, ఏసీల వాడకం పెరుగుతోంది. ఫలితంగా విద్యుత్ వినియోగం కూడా మరింత పెరిగే అవకాశం ఉంది. ఈ తరుణంలో నెలవారి యూనిట్లు 200దాటితే గృహజ్యోతి పథకం వర్తించదు. జీరో బిల్లు రాదు. సున్నా బిల్లు రావాలంటే విద్యుత్‌ను పొదుపుగా వాడడం అనివార్యం. గృహ వినియోగదారులు కొన్ని పొదుపు చర్యలు పాటిస్తే ఆర్థిక ప్రయోజనం చేకూరుతుంది. పెన్‌పహాడ్ మండలంలో 29 గ్రామ పంచాయతీలు ఉండగా 7,227 గృహ విద్యుత్ కనెక్షన్లు ఉన్నాయి. అందులో ఈ నెలలో 7,013 మంది 200యూనిట్ల లోపు విద్యుత్‌ను వినియోగిస్తూ జీరో బిల్లుతో లబ్ధిపొందారు. వీరికి గృహజ్యోతి పథకం వర్తించింది.



విద్యుత్ మీటర్ బిల్లు తీస్తున్న సిబ్బంది

ఎలా వాడాలి..

మార్కెట్‌లో 5 స్టార్ రేటింగ్ ఉన్న ఉపకరణాలను మాత్రమే కొనుగోలు చేసి వాడితే విద్యుత్ ఆదా అవుతుంది. ఇంట్లో టీవీ అవసరం లేకపోతే రిమోట్‌తో కాకుండా పూర్తిగా నిలిపివేయాలి. ఫోన్ చార్జింగ్ పూర్తయ్యాక ప్లగ్ నుంచి తొలగించాలి. ఫ్యాన్లు అవసరమైతేనే వేయాలి. రిఫ్రిజిరేటర్‌లో ఫ్రీజర్ దశలను కాలానుగుణంగా మార్చుకోవాలి. ఏసీల ఫిల్టర్లను శుభ్రం చేస్తూ ఏసీకి మూడు నుంచి ఐదు గంటల వరకు టైమర్‌ను సెట్ చేసుకుంటే విద్యుత్ ఆదా అవుతుంది.

విద్యుత్ వృథా చేయొద్దు



ఎండలు పెరుగుతున్నాయి. ప్రజలు విద్యుత్‌ను అధికంగా వాడే అవకాశం ఉంది. కానీ జీరో బిల్లు రావాలంటే విద్యుత్‌ను తక్కువగా వినియోగించాలి. అనవసరంగా విద్యుత్ బల్బులు, ఫ్యాన్లు, కూలర్లు, ఏసీలు వాడొద్దు.

– శ్రీనివాస్, విద్యుత్ ఏఈ

హత్య చేయడం పిరికిపందల చర్య



చక్రయ్య మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే మందుల సామేల్

నూతనకల్ : మండల పరిధిలోని మిర్యాల మాజీ సర్పంచ్ మెంచు చక్రయ్యగౌడ్‌ను హత్య చేయడం పిరికిపందల చర్య అని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. సోమవారం రాత్రి సూర్యాపేట జనరల్ ఆస్పత్రిలో చక్రయ్య మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. చక్రయ్యగౌడ్ కాంగ్రెస్ పార్టీ అభ్యున్నతి కోసం 40 సంవత్సరాలుగా పాటుపడుతూ ప్రజాప్రతినిధిగా గ్రామ ప్రజలకు సేవలు అందించారని తెలిపారు. మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు నాగం సుధాకర్‌రెడ్డి, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు పసుల అశోక్ యాదవ్, మిర్యాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థులకు నోట్‌పుస్తకాల పంపిణీ

సూర్యాపేట : ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు సువెన్ ఫార్మా కంపెనీ వారు నోట్‌బుక్స్, టై, బెల్టు, షూ అందించడం అభినందనీయమని మండల విద్యాధికారి శేషగాని శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు మల్లు స్వరాజ్యం 3వ వర్ధంతి సందర్భంగా మంగళవారం సూర్యాపేట మున్సిపాలిటీ పరిధి 11వ వార్డు రాయినిగూడెంలోని మల్లు వెంకటనరసింహారెడ్డి మెమోరియల్ పాఠశాలలో 65మంది విద్యార్థులకు నోట్‌బుక్స్, టై, బెల్టు, షూ అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం సిరగాని యాకయ్య, సీపీఎం జిల్లా అధ్యక్షుడు మల్లు నాగార్జునరెడ్డి, సువెన్ ఫార్మా కంపెనీ బాధ్యులు రమేష్, పీఎస్ఎన్ఆర్ మూర్తి, బగ్గ వెంకటరమణ, దుస్స సైదులు, విద్యా కమిటీ చైర్మన్ ఎల్గూరి వినోద, సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు, మేకనబోయిన శేఖర్, వెలబోయిన మధు, గుర్రం వెంకటరెడ్డి, మందడి రామ్‌రెడ్డి, సైదమ్మ, లింగయ్య, అంజయ్య, నారాయణ, వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



నోట్‌బుక్స్ అందజేస్తున్న ఎంఈఓ శ్రీనివాస్, సీపీఎం జిల్లా అధ్యక్షుడు మల్లు నాగార్జునరెడ్డి

సీఎం, ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం



తిరుమలగిరిలో పాలాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

తిరుమలగిరి : బీసీలకు 42శాతం రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణ బిల్లును అసెంబ్లీలో ఆమోదించడంపై హర్షం వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం సీఎం రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే మందుల సామేల్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు వై.నరేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ జమ్మిలాల్, చంద్రశేఖర్, కందుకూరి అంబేద్కర్, వేణురావు, డానియల్, కందుకూరి లక్ష్మయ్య, యాదగిరి, మల్లయ్య, కిష్టునాయక్, మెతుకు నర్సింహ, సజన్‌కుమార్ పాల్గొన్నారు.

బీసీ బిల్లు ఆమోదించడంపై హర్షం

అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్ బిల్లును ఆమోదించడంపై బీసీ సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శి వంగరి బ్రహ్మం హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బీసీల పోరాట ఫలితంగా మొదటి విజయం సాధించామని అన్నారు. బీసీ రిజర్వేషన్లు పెంచుతూ చట్టం చేసిన ముఖ్యమంత్రికి, బిల్లుకు మద్దతు పలికిన స్థానిక పార్టీలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు తన్నీరు రాంప్రభు పాల్గొన్నారు.

మద్దిరాల : ఎస్సీ వర్గీకరణ, బీసీ రిజర్వేషన్లపై హర్షం వ్యక్తం చేస్తూ మంగళవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీ మండల అధ్యక్షుడు ముక్కాల అవిలమల్లు ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే మందుల సామేల్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వాసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, పాక అమృతమల్లు, పచ్చిపాల సుమతి వెంకన్న, కొమ్ము వెంకన్న, తాళ్లపెల్లి సురేష్‌గౌడ్, మార్త కృష్ణమూర్తి, తీకుల సుధాకర్‌రెడ్డి, దగ్గుల మల్లయ్య, నలమాస ఉపేందర్, ఏలేటి శ్యాంరెడ్డి, ఉపేందర్, కోడి శ్రీశైలం, శ్రీనివాస్, సీతరాములు, కాశయ్య పాల్గొన్నారు.



మద్దిరాల : సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న నాయకులు

కేటీఆర్ పర్యటనను విజయవంతం చేయాలి



అర్వపల్లిలో మాట్లాడుతున్న సోమేష్‌గౌడ్

తిరుమలగిరి : ఈ నెల 20వ తేదీన సూర్యాపేట జిల్లా కేంద్రంలో జరిగే బీఆర్‌ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశానికి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హాజరవుతారని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు సంకెపల్లి రఘునందన్‌రెడ్డి తెలిపారు. మంగళవారం తిరుమలగిరిలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏప్రిల్ 27న వరంగల్‌లో జరిగే భారీ బహిరంగ సభను విజయవంతం చేయడం కోసం ముఖ్య కార్యకర్తలతో కేటీఆర్ చర్చిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కొమ్మినేని సతీష్, దూపటి రవీందర్, ఎస్.నరోత్తమ్‌రెడ్డి, నర్సింహారెడ్డి, షకీల్, పాషా, రవీందర్, సురేందర్, యాకూబ్ నాయక్, బర్ల వెంకన్న, కందుకూరి బాబు, నరేష్, దయా యాదవ్, నాగరాజు, మల్లయ్య పాల్గొన్నారు.

అర్వపల్లి : సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఈ నెల 20న జరిగే బీఆర్‌ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు, మాజీ మంత్రి కేటీఆర్ పర్యటనను పార్టీ శ్రేణులు విజయవంతం చేయాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు గుండగాని సోమేష్‌గౌడ్, జిల్లా నాయకుడు, మాజీ జెడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్ కోరారు. కేటీఆర్ పర్యటన విజయవంతానికై మంగళవారం అర్వపల్లిలో మండల సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. సమావేశంలో మండల ప్రధాన కార్యదర్శి వల్లపు గంగయ్య, మన్నె లక్ష్మీనర్సయ్య యాదవ్, మొరిశెట్టి ఉపేందర్ పాల్గొన్నారు.

మద్దిరాల : ఈ నెల 20వ తేదీన సూర్యాపేటలో నిర్వహించే ముఖ్యకార్యకర్తల సమావేశానికి బీఆర్‌ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రానున్నారని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు రజాక్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తెలిపారు. సమావేశానికి కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో మాజీ వైస్‌ఎంపీపీ బెజ్జంకి శ్రీరాంరెడ్డి, మండల సర్పంచ్‌ల ఫోరం మాజీ అధ్యక్షుడు కుందూరు విష్ణువర్ధన్‌రెడ్డి, వడ్డాణం మధుసూదన్ పాల్గొన్నారు.

వడదెబ్బ నివారణపై అవగాహన

నూతనకల్ : ఉపాధి హామీ కూలీలకు ఎండాకాలంలో వడదెబ్బ తగలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వైద్యసిబ్బంది అవగాహన కల్పించారు. పెద నెమిలలో ఉపాధి హామీ కూలీలతో మంగళవారం సీహెచ్‌ఓ శరణ్‌నాయక్ మాట్లాడారు. వేసవిలో ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున ప్రజలు ఉదయం 10గంటల లోపు సాయంత్రం 4గంటల తర్వాత పనికి వెళ్లాలని సూచించారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బంది లక్ష్మి, వెంకన్న, కళ్యాణి, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

సీసీరోడ్డు పనులు ప్రారంభం

అర్వపల్లి : మండల పరిధిలోని కోడూరులో ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో మంగళవారం కాంగ్రెస్ నాయకులు సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే మందుల సామేల్, కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు సామ అభిషేక్‌రెడ్డి సహకారంతో నిధులు మంజూరైనట్లు తెలిపారు. గ్రామంలో అవసరమైన చోట సీసీరోడ్లను నిర్మించనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు గుయ్యని బాబు, సంగు వెంకన్న, నాయకులు చెంచల శ్రీనివాస్, మల్లయ్య, నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఉన్నత లక్ష్యాలను సాధించాలి

నూతనకల్ : విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించాలని హెచ్‌ఎం ధరావత్ శివయ్య అన్నారు. మంగళవారం పెద నెమిల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు ఏర్పాటు చేసిన వీడ్కోలు సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ అరుణ, ఉపాధ్యాయులు కట్టోజు హరికృష్ణ, చవగాని వెంకటయ్య, ఉమారాణి, సువర్ణలక్ష్మి, షమీమ్ సుల్తానా పాల్గొన్నారు.

దాతల సాయం అభినందనీయం

పెన్‌పహాడ్ : ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి దాతలు కృషి చేయడం అభినందనీయమని ప్రధానోపాధ్యాయుడు పిండగ నరసయ్య, పీఆర్‌టీయూ టీఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు మామిడి వెంకన్న అన్నారు. మంగళవారం దోసపహాడ్‌లో బీజేపీ గ్రామశాఖ అధ్యక్షుడు దొంగరి అశోక్ తన సొంత ఖర్చులతో గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాల ఆవరణలో పిచ్చిమొక్కలను తొలగించే పనులు చేయించారు. అలాగే పాఠశాల ఆవరణను చదును చేయించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాయికింది వెంకటేశ్వర్లు, వై. వెంకన్న పాల్గొన్నారు.

హాస్టల్ వెల్ఫేర్ ఉద్యోగానికి ఎంపిక



మమత

తుంగతుర్తి : ఇటీవల వెలువడిన హాస్టల్ వెల్ఫేర్ ఫలితాలలో మండల పరిధిలోని తూర్పుగూడెం గ్రామానికి చెందిన రేసు మమత ఉద్యోగానికి ఎంపికైంది. ఈమె 1వ తరగతి నుంచి 10వ తరగతి వరకు తూర్పుగూడెం గ్రామ ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంది. ఇంటర్ తుంగతుర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుకొని ఎంఏ బీఈడీ పూర్తి చేసింది. టీఎస్పీఎస్సీ 2024లో నిర్వహించిన హాస్టల్ వెల్ఫేర్ పరీక్షలో మంచి ప్రతిభ కనబర్చి ఉద్యోగానికి ఎంపికైంది. దీంతో గ్రామస్తులు హర్షం చేస్తూ ఆమెను అభినందిస్తున్నారు.

కొనసాగుతున్న సీపీఎం ప్రజా పోరుబాట



పెన్‌పహాడ్ : వినతిపత్రం ఇస్తున్న నాయకులు

పెన్‌పహాడ్: గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు నెమ్మాది వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం సీపీఎం పోరుబాట కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట దీక్ష చేశారు. అనంతరం రెవెన్యూ అధికారికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి గుంజ వెంకటేశ్వర్లు, జిల్లా కమిటీ సభ్యులు ధనియాకుల శ్రీకాంత్ వర్మ, వీరబోయిన రవి, కృష్ణ, మద్ది అంజిబాబు, రైతులు తదితరులు పాల్గొన్నారు.


తుంగతుర్తి : రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలుచేయాలని సీపీఎం మండల కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట రిలే నిరాహార దీక్ష నిర్వహించి మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు తాటి విజయమ్మ, పల్లా సుదర్శన్, దేవరాజు, ముత్తయ్య, వెంకన్న, సోమయ్య, యాదగిరి పాల్గొన్నారు.

మద్దిరాల : ఆరు గ్యారంటీల అమలులో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కోట గోపి అన్నారు. సీపీఎం పోరుబాట కార్యక్రమంలో భాగంగా మంగళవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలియజేసి మాట్లాడారు. అనంతరం తహసీల్దార్ అమీన్‌సింగ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు కందాల శంకర్‌రెడ్డి, మండల కార్యదర్శి పోలోజు సైదులు, కల్లెపల్లి భాస్కర్, పాల్వాయి కవిత, రంగయ్య పాల్గొన్నారు.


ఆత్మకూర్(ఎస్) : సీపీఎం ప్రజా పోరుబాటలో భాగంగా తహసీల్దార్ కార్యాలయం ఎదుట మంగళవారం రిలే నిరాహార దీక్ష నిర్వహించారు. వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఆర్ఐ స్వప్నకు అందించారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు దండా వెంకట్ రెడ్డి, ఆవిరి అప్పయ్య, బెల్లంకొండ వెంకటేశ్వర్లు, సానబోయిన ఉపేందర్, సోమిరెడ్డి దామోదర్ రెడ్డి పాల్గొన్నారు.

ఒకే రోజు తోడికోడళ్లు మృతి

అర్వపల్లి : నాగారం మండలం పస్తాల గ్రామానికి చెందిన లక్ష్మమ్మ, సోమమ్మలది ఒకే కులం. పస్తాలలో వీరి ఇళ్లు కూడా పక్కపక్కనే ఉంటాయి. అయితే లక్ష్మమ్మ జాజిరెడ్డిగూడెం మండల కేంద్రానికి చెందిన సైదుల నర్సయ్యను, సోమక్క అదే గ్రామానికి చెందిన నర్సయ్య సోదరుడు యాగయ్యను అప్పట్లో ఒకే రోజు వివాహం చేసుకున్నారు. జాజిరెడ్డిగూడెంలో వీరి ఇళ్లు కూడా దగ్గరదగ్గర్లోనే ఉంటాయి. అయితే లక్ష్మమ్మ వయస్సు ప్రస్తుతం (78) ఏళ్లు కాగా సోమక్కది (73) ఏళ్లు. కాగా వీరి భర్తలు ఇద్దరు గతంలోనే అనారోగ్యంతో మృతి చెందారు. ఇదిలా ఉంటే లక్ష్మమ్మ, సోమక్కలు ఇద్దరు వారి వారి ఇళ్లలో రెండు నెలల కిందట జారిపడి గాయపడ్డారు. ఇద్దరు చికిత్స పొందుతూనే మంగళవారం మృతి చెందారు. ఇద్దరి అంత్యక్రియలు కూడా ఒకేసారి జరిగాయి. ఈ ఇద్దరు మహిళల జీవితాల్లో ఒకేరోజున ఒకే విధమైన సంఘటనలు జరగడంపై ఆయా గ్రామాల్లో ప్రజలు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. కాగా గ్రామంలో వీరిద్దరు అప్పట్లో సారా వ్యతిరేక ఉద్యమంలో కలిసి పాల్గొన్నారు.



సైదుల లక్ష్మమ్మ (ఫైల్)



సైదుల సోమక్క(ఫైల్)

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి



కొత్తబస్టాండ్‌లో స్వచ్ఛత కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు, విద్యార్థులు

సూర్యాపేటటౌన్ : పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ పసుపుల మద్దిలేటి తెలిపారు. మహాత్మాగాంధీ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్, రిజిస్ట్రార్ ఆదేశాల మేరకు ఎన్ఎస్ఎస్ సెల్, ఎన్ఎస్ఎస్ యూనిట్స్ ఆధ్వర్యంలో సూర్యాపేట జిల్లా కేంద్రంలోని బస్టాండ్‌లో మంగళవారం స్వచ్ఛత కార్యక్రమం నిర్వహించారు. బస్టాండ్‌లోని ప్లాస్టిక్‌ను తొలగించడంతోపాటు పరిసర ప్రాంతాలను శుభ్రం చేశారు. కార్యక్రమంలో ఆర్టీసీ డిపో మేనేజర్ లక్ష్మీనారాయణ, మేనేజర్ సైదులు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు సునీల్, మల్లేష్, శృతి, ప్రీతి, ఎన్ఎస్ఎస్ వలంటీర్స్ పాల్గొన్నారు.

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ..



కోడూరు యూపీఎస్‌లో స్వపరిపాలన దినోత్సవంలో పాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయులు



నూతనకల్ : పెద నెమిల పాఠశాలలో..

అర్వపల్లి : మండల పరిధిలోని కోడూరు ప్రాథమికోన్నత పాఠశాలలో మంగళవారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా, ప్రజాప్రతినిధులుగా వ్యవహరించి ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం ఇట్టమళ్ల అశోక్, ఉపాధ్యాయులు ఎల్.రాంసింగ్, ఎస్.జయసుధ, ఎం.విజయ్‌కుమార్, జె.భిక్షం, కె.రమేష్, గ్రామస్తులు పాల్గొన్నారు.

నూతనకల్ : పెద నెమిల గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో మంగళవారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా, రాజకీయ నాయకులుగా, అధికారులుగా వివిధ హోదాల్లో వ్యవహరించి ఆకట్టుకున్నారు. ప్రతిభ కనకబర్చిన విద్యార్థులకు ప్రధానోపాధ్యాయురాలు నీరజ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఒకే దేశం, ఒకే ఎన్నిక బీజేపీ ధ్యేయం

- బీజేపీ జిల్లా అధ్యక్షురాలు శ్రీలతరెడ్డి

చివ్వెంల : ఒకే దేశం, ఒకే ఎన్నిక బీజేపీ ధ్యేయం అని ఆ పార్టీ జిల్లా అధ్యక్షురాలు చల్లా శ్రీలత రెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో నిర్వహించిన ఒకే దేశం–ఒకే ఎన్నిక సమావేశానికి హాజరై మాట్లాడారు. లోక్ సభ, రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు ఒకే రోజున జరుపడం వల్ల ఎన్నికల ఖర్చు, సమయం, వనరులను ఆదా చేసుకోవచ్చునన్నారు. ఒకేసారి ఎన్నికలు నిర్వహించడం వల్ల అభివృద్ధి మరింత వేగం అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు, ఒకే దేశం – ఒకే ఎన్నిక జిల్లా, మండల కోఆర్డినేటర్లు, కన్వీనర్లు, కో–కన్వీనర్లు, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న చల్లా శ్రీలత రెడ్డి

10వ రోజుకు చేరిన ఎమ్మార్పీఎస్ దీక్షలు



నిరవధిక దీక్షలో పాల్గొన్న ఎమ్మార్పీఎస్ నాయకులు

సూర్యాపేట: ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ చట్టం అయిన తర్వాతనే ఉద్యోగ నియామకాలు చేపట్టాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన నిరవధిక నిరాహార దీక్షలు మంగళవారం 10వ రోజుకు చేరాయి. ఈ దీక్షలకు ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు గుద్దేటి ఎల్లయ్య మాదిగ, చింతలపాటి చిన శ్రీరాములు మాదిగ ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ పటిష్టంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ శిబిరంలో ఎంఎస్పీ జిల్లా అధ్యక్షుడు యాతాకుల రాజన్న మాదిగ, ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు చింత వినయ్ బాబు మాదిగ, ఎర్ర వీరస్వామి మాదిగ, బొజ్జ సైదులు మాదిగ, బోడ శ్రీరాములు మాదిగ, మారేపల్లి సావిత్ర, పిడమర్తి నాగేశ్వరి, దైవ వెంకన్న, మల్లేష్, సతీష్ పాల్గొన్నారు.

ఆర్డీఆర్‌ను కలిసిన శ్రీపాల్‌రెడ్డి



మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డితో పింగిలి శ్రీపాల్‌రెడ్డి

సూర్యాపేట: నల్లగొండ – ఖమ్మం – వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా ఎన్నికైన పింగిలి శ్రీపాల్‌రెడ్డి మంగళవారం వైట్‌హౌస్‌లో మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ సభ్యుడు రాంరెడ్డి సర్వోత్తమ్‌రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, ఉపాధ్యాయులు ఉన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

ఆత్మకూర్(ఎస్) : మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం పక్కన ఆర్‌అండ్‌బీ రోడ్డు నుంచి రైతు వేదిక వరకు సీసీ రోడ్డు నిర్మాణ పనులను మాజీ సర్పంచ్ తంగెళ్ల వీరారెడ్డి మంగళవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాకి కృపాకర్ రెడ్డి, కసగాని లింగయ్య, సోమిరెడ్డి శ్యాంసుందర్ రెడ్డి, గునగంటి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి పనులపై సోషల్ ఆడిట్

ఆత్మకూర్ (ఎస్) : 2023– 24 సంవత్సరానికి సంబంధించి ఉపాధి హామీ పనులపై మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో సోషల్ ఆడిట్ నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీల్లో చేపట్టిన పనులపై సమీక్షించారు. రూ.లక్షా 40వేల రికవరీకి ఆదేశించారు. ఈ సందర్భంగా డీఆర్డీఓ అడిషనల్ పీడీ శిరీష మాట్లాడారు. ఉపాధి హామీ పథకంలో కూలీల సంఖ్య పెంచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో విజిలెన్స్ ఆఫీసర్ ఆషారాణి, ఎస్పీసీఓ శ్రీనివాస్, ఎంపీడీఓ హాసిం, ఏపీఓ ఈశ్వర్, ఎస్ఆర్పీ ప్రదీప్, టీఏలు, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.